www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -35 సోమవారం 5 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఆదేశాలివ్వండి

**ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ**

**ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం**

**ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు**

**నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం**





**న్యూఢిల్లీ,మే 4 ప్రజావినికిడి:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది. తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తా యని తెలిపారు. గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫేల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.



# భూభారతి రైతులకు రక్షణ కవచం..

**5వ తేదీ 28 మండలాల్లో భూభారతి..రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు..**

**రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**






# పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

- 1984లో సిక్కులపై దాడుల ఉదంతం
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ వెల్లడి
- ఇప్పుడు సిక్కు సమాజంతో సయోధ్య



**న్యూఢిల్లీ,మే 4 ప్రజావినికిడి:** గతంలో వివిధ దశల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలతో తనకు సంబంధం లేదని పార్టీ నేత , ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. తప్పులు దొర్లాయి. తాను ఇవి జరిగినప్పుడు ఏ హోదాలోనూ పార్టీలో లేనని, అయితే పార్టీ నేతగా ఇప్పుడు ఈ తప్పిదాలకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్పటి ఉదంతం తరువాత కాంగ్రెస్ పార్టీకి సిక్కు సమాజానికి మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. జరిగింది తప్పేనని రాహుల్ దాదాపుగా చెంపలేసుకున్నంత పనిచేశారు. గత నెల చివరిలో అమెరికా లోని బ్రౌన్ యూనివర్శిటీ సంబంధిత వాట్సన్ విభాగం ఆధ్వర్యంలో **మిగతాది 2లో...**



# ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర రీయింబర్స్‌మెట్ బకాయిలు ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకొనే దుస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అగ్రహం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**

# మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:**రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారుకోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,**మిగతాది 2లో...**



# తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కన్నుమూత

**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో**మిగతాది 2లో...**

# మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

**- బండి సంజయ్**



**కరీంనగర్,మే 4 ప్రజావినికిడి:** మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపే మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా లోని కొత్తపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడుకోవడాలు లేవన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టు కున్నోళ్లతో చర్చలు ఉండవన్నారు. **మిగతాది 2లో...**

# ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం




**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** ఆర్టీసి కార్మకులు సమ్మెకు పిలుపు నివ్వడంతో వారితో తెలంగాణ ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. ఈ క్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ నడుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి కార్మికులు సహకరించాలని కోరారు. 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పదేళ్లుగా ఆర్టీసి నిర్వీర్యమైందని.. ఆర్టీసి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇలాంటి సమయం లో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దని మంత్రి పొన్నం అర్టీసి **మిగతాది 2లో...**

## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోతే.. పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిఎం, ఇతర మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులను కోరారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు, విజయనగరం మొదటి అదనపు జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు.2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చిఫ్ జడ్జిగా, రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలి: సీతక్క



**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** భద్రతాదళాల దాడులతో కర్రెగుట్టల్లోని ఆదివాసీలు బయటకు రావడం లేదని మంత్రి సీతక్క తెలిపారు. ఆపరేషన్ కగార్ పై సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అడవుల్లోకి వెళ్లొద్దని చెప్పడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలని సూచించారు. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్యగా పరిగణించాలని సీతక్క పేర్కొన్నారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి: :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత %-% అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.

## పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

సిక్కుసోదరులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సంబంధిత ఇష్టాగోష్టి వీడియో యూట్యూబ్‌లో విడుదల అయింది.పార్టీకి ఘన చరిత్ర ఉంది అయితే జరిగిన తప్పులకు ఇప్పుడు బాధ్యత వహించడం కూడా తనకు సంతోషం కల్గిస్తోందని వివరించారు. కేవలం సారీ చెప్పడం కాదు, ఇకపై ఇటువంటివి జరగకుండా చూడ టం తన కర్తవ్యం అన్నారు. ఇప్పుడు సిక్కు సామా జిక వర్గంతో కాంగ్రెస్ సయోధ్యకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అని సిక్కు సోదరుడు ఒక్కరు రాహుల్‌ను ఈ సందర్భంగా నిలదీశారు.పార్టీకి సంబంధించి 1984 ఘటనలు మాయని మచ్చలే అని అంగీకరిస్తున్నారా? అని కూడా ప్రశ్నించారు. దీనికి రాహుల్ అవునని వినయంగా బదులిచ్చారు. తలపాగాల విషయం, సిక్కుల ఇతర సమస్యల గురించి కూడా చర్చాగోష్టిలో ప్రస్తావన వచ్చింది. సిక్కులు కానీ ఇతర మతస్థులు కానీ తమ మతాచారాల పాటింపు విషయంలో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఉండాలి.ఈ విధంగా చేయాల్సిన గురుతర బాధ్యత అధికార యంత్రాంగం , శాసించే పాలక పక్షంపై ఉంటుందని రాహుల్ స్పష్టం చేశారు. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. తనకు సంబంధించి తమ పార్టీ ద్వారా అనూహ్య పరిస్థితుల్లో జరిగిన తప్పిదాలపై బాధ్యత తీసుకోవడం, ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడటం అని రాహుల్ బదులిచ్చారు. తాను పలుసార్లు సిక్కుల పవిత్ర మత స్థలి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయానికి వెళ్లానని, అక్కడి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని వారితో ఇప్పుడు తనకు పార్టీకి సాదర సహోదర బంధం ఉందని వెల్లడించారు.

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.**కళ్యాణలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ...**కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పదుతున్నానని ఆయన అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మావోయి స్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్ అన్నారు. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులన్నారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. **కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం..** దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనిపై కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారన్నారు.**కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు..**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందన్నారు. దొడ్డి దారిన అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.4000 పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు భరోసా రూ.15వేలకు పెంచాలి. హామీల అమలు కోసం బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.**పాస్ పోర్టు లేని విదేశీయులను పంపిస్తున్నాం..** పాస్ పోర్టు లేని రోహింగ్యాలను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. పాకిస్తానీలు వారి దేశం వెళ్లేందుకు సమయం ఇచ్చామన్నారు.**కాళేశ్వరంపై నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు..** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు జరిగాయని నివేదిక వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. పరస్పరం సహకారం అందించుకోవడం వారికి అలవాటు. ప్రజల పక్షాన పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

## భారత్ పై దాడి చేయాలంటే... వంద సార్లు ఆలోచించేలా చర్యలుండాలి : అసదుద్దీన్

**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** :భారత్‌పై దాడి చేయాలంటే వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీహార్ పర్యటనలో ఉన్న అసదుద్దీన్ ఆదివారం ఈస్ట్ చంపారన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన అసదుద్దీన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినందుకు పాక్ పై భారత్ దీటుగా సమాధానం ఇవ్వాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ గట్టి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉగ్రదాడిపై పాక్ సిగ్గులేకుండా ఆధారాలు అడుగుతోందని, గతంలో వైమానిక దళ స్థావరంపై దాడి చేసినప్పుడు ఆధారాలు చూపిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పాకిస్థాన్ తన దేశం నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతారని ఎప్పటికీ అంగీకరించదని, భారత్ ను శాంతియుతంగా జీవించనివ్వదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పహల్గాం ఉగ్రదాడి విషయంలో




రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఉగ్రదాడిలో తన భర్త ప్రాణాలు కోల్పోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి హిందూ-ముస్లిం విషాన్ని వ్యాప్తి చేసేవారికి చక్కని సందేశం ఇచ్చారని తెలిపారు. ఆమె తన భర్తను కోల్పోయానని, కాని ముస్లింలు, కాశ్మీరీలపై హింసను కోరుకోవడం లేదని చెప్పిందని అన్నారు. ఆమె మాటలు భారత ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాదు, ప్రేమ, శాంతిని పెంపొందించాలని సూచించారు. భారత్ లో విషాన్ని వ్యాప్తి చేస్తున్న వారు పాకిస్థాన్ ముఖాల్లో చిరునవ్వులు తెస్తున్నారని గుర్తుంచుకోవాలని, ఆ క్రూరమైన వ్యక్తుల ముఖాల్లో చిరునవ్వులు తుడిచేయాలని తాను కోరుకుంటున్నట్లు ఓవైసీ అన్నారు.

## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్ : వై సతీష్ రెడ్డి



**హైదరాబాద్,మే 4 ప్రజావినికిడి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బందుపెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ వైపు కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణ రెయిజింగ్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం తెలంగాణ ఫాలింగ్ అని.. తెలంగాణ కుప్పకూలుతోందని స్పష్టం చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రాన్ని ఇలా తిరోగమన దిశలోకి తీసుకెళుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ప్రతీదానికి బీఆర్ఎస్ ను బూచిగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ కాంగ్రెస్ తప్పులు లెక్కలతో సహా కనిపిస్తున్నాయి. తెలంగాణ తిరోగమనంలోకి వెళ్లిపోతోందని.. మళ్లీ సమైక్య రాష్ట్రంలో చూసిన చిమ్మచీకటి రోజులు రావడానికి ఎన్నో రోజులు పట్టేలా లేదనేది కూడా అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు.. కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనేది మరోసారి రుజువు అవుతోంది. వీటన్నింటికి ప్రజలు తప్పకుండా సమాధానం చెబుతారు. కాలనాగులా తెలంగాణను కాటేస్తున్నా కాంగ్రెస్ తలమీద కొట్టి పాతాళంలో పాతిపెట్టే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు.

## చలివేంద్రం ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గంజ్ లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నేత మన్నే జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ,చలివేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పట్టణంలోని గూంజ్ కు నిత్యం వచ్చే వందలాది ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%,జ్రుమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, నర్సింహులు,ప్రదీప్ మరోటీయ,భరత్ లోహటి,వాసు,మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ లో జరిగిన జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో సత్తా చాటిన మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అత్తాపూర్ లో జరిగిన జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో అండర్9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో చెలూరి శాన్వీ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది.

ఫైనల్ మాచ్ లో ప్రియా మీద 21/19 స్కోర్ తో పోరాడి గెలిచింది అలాగే యు11 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో తమ మ్యాచ్ పాయింట్ క్రీడాకారిని సహస్ర మీద పోరాడి 22/17 స్కోర్ తో సెమీ ఫైనల్ లో ఓడిపోయి ఫైనల్ లో పాల్గొనే అవకాశం చేజార్చుకుంది.యు11 గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్ 22/12 స్కోర్ తో సహస్ర గెలిచి గోల్డ్ మెడల్ సాధించింది. యు11 బాయ్స్ సింగిల్స్ సజయ్ తేరుపల్లి అద్భుతమైన ఆటతో సెమి ఫైనల్లో 24/22 స్కోర్ తో గెలిచి ఫైనల్ చేరుకుని ఫైనల్లో తనీష్ మీద 21/19 స్కోర్ తో గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. యు11బాయ్స్ డబుల్స్ విభాగంలో సజయ్ తెరుపల్లి, శ్రీలికిత్ జోడి ఫైనల్లో 22/20 తో పోరాడి ఓడిపోయారు.సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్ లు బహుకరించారు.ఈ సందర్భంగా శాన్వి చెలూరి, సహస్ర,సజయ్ తేరుపల్లి శ్రీలికిత్ ని మ్యాచ్ పాయింట్ చైర్మన్,హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తు లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలి అని ఆశీర్వదించారు.వేణు ముప్పాల మాట్లాడుతూ,



బ్యాడ్మింటన్ లో అమ్మాయిలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వాళ్ళకి సరైన కోచింగ్ ప్రోత్సాహం ఇవ్వాలి అని సూచించారు. రోజు కి 6 నుండి 8 గంటలు ప్రాక్టీస్ చేస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.అప్పుడే మనకు ఖచ్చితంగా రిజల్ట్స్ వస్తాయని దానికి ఉదాహరణ మ్యాచ్ పాయింట్ క్రీడాకారులే అని తెలిపారు.ప్రొఫెషనల్ గా మీ పిల్లలు బ్యాడ్మింటన్ నేర్చుకోవాలి అని అనుకుంటే తప్పకుండా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ లో మీ పిల్లలను పంపించండి అని కోరారు. నిష్ణాతులైన కోచ్ లు ఉన్నారని అందరూ కూడా ఎన్.ఐ.ఎస్ చేసిన వాళ్ళు,మంచి అనుభవం ఉన్న కోచింగ్ టీమ్ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ లో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ప్లేయర్ కరీమ్,మంజుల, అంతర్జాతీయ క్రీడాకారుడు లింగేశ్వర రావు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు ఆదర్శం దుండిగల్ మున్సిపాలిటీ..!






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలకు ఆదర్శంగా నిలుస్తోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దీనికి ప్రధాన కారణం మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగమే అంటున్నారు.స్థానిక ప్రజలు.వీరు అక్రమ నిర్మాణాలను ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.టౌన్ ప్లానింగ్ విభాగంలోని అవుట్సోర్సింగ్ న్యాక్ ఇంజనీర్లు,సిబ్బంది ఇక్కడి అక్రమ నిర్మాణాల్లో
ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు సమాచారం.ఇక్కడి అక్రమ నిర్మాణాలపై పలు వార్తా పత్రికల్లో, టీవీ చానెల్లలో వార్తా కథనాలు వెలువడినా, నేరుగా పిర్యాదులు అందినా,సకాలంలో స్పందించి చర్యలు చేపట్టకపోవడం వీరి అవినీతికి అద్దం పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు బహదూర్ పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా సుమారు 940 చదరపు గజాల్లో స్టిల్ట్ ం 5 అంతస్తుల రెసిడెన్షియల్ భవన నిర్మాణానికి అనుమతులు (పర్మిషన్) పొంది, వారికున్న పలుకుబడితో స్టిల్ట్ లో పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేసి చుట్టూ సెట్ బ్యాక్ లు వదలకుండా కమర్షియల్ నిర్మాణం చేపట్టారు.భవన నిర్మాణాలే కాకుండా బహదూర్పల్లి ప్రైమార్క్స్ అపార్ట్మెంట్స్ ప్రధాన రహదారి పక్కనే అక్రమ షెడ్,సర్వే నంబర్168లో అనుమతులు లేని భారీ అక్రమ భవన నిర్మాణాలు..ఇలా చెప్పుకుంటూ పోతే దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు కోకొల్లలు... మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇంత అతిపెద్ద భారీ అక్రమ షెడ్లు,భవన నిర్మాణాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ భారీ అక్రమ నిర్మాణానికి సంబంధిత అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమ భవన నిర్మాణాలు, కమర్శియల్ షెడ్ లు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసిన దర్శనమిస్తాయి.ఇంత జరుగుతున్నా ఇక్కడి మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా కళ్ళున్న కబోధుల్లా వ్యవహరించడం అనేక అనుమానాలకు తావిస్తోంది.వీరికి ప్రభుత్వం ద్వారా వచ్చే జీతభత్యాలకన్నా అక్రమ నిర్మాణాల వల్ల వచ్చే అక్రమసంపాదనే అధికమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంతలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న... పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో మరి ..? అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ,ప్రభుత్వ ఆదాయానికి భారిగా గండిపడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమనిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.ఏం జరుగుతుందో చూడాలిమరి..







## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి..

### కాలనీని మరింత అభివృద్ధి చేసుకోవాలి - ఎమ్మెల్యే,ఎంపీ..




**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
125-గాజుల రామారం డివిజన్ షిర్డీ హిల్స్ లో సుమారు 1.10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాలనీ అభివృద్ధిలో కేవలం ప్రజా ప్రతినిధులది మాత్రమే పాత్ర కాదని,కాలనీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యమై పనిచేసినప్పుడే ఆ ప్రాంతం,ఆ కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,నవాబ్ భాయ్,ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్,సుంకరి చందు,చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్,వహీద్, దూలప్ప,బోయిని మహేష్,శివ నాయక్, ప్రసాద్,షిర్డీ హిల్స్ ప్రెసిడెంట్ పి.రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు,కోశాధికారి జి.బాలకిషన్, జాయింట్ సెక్రటరీ వేణుగోపాల చారి, బ్రహ్మ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్ పై నుండి దూకి వివాహిత ఆత్మహత్య...

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుటుంబ కలహాలతో వివాహిత భవనం పై నుండి దూకి ఆత్మహత్య కు పాల్పడింది.అని స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మి (25) డిసెంబర్ 2024 లో వివాహం జరిగింది. నగరంలోని జీడిమెట్ల సుభాష్ నగర్ లో వారి బంధువుల ఇంట్లో నివాసం ఉంటుంది. తన భర్త కుటుంబ సభ్యులతో కుటుంబ కలహాలు ఉన్నట్లు సమాచారం.ఈ కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురై ఆదివారం తాను నివసిస్తున్న అపార్ట్మెంట్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికుల సమాచారం మేర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని గాంధీ హాస్పిటల్ కి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు కుటుంబ కలహాల మరింకేదైనా అనే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థం వేడుక లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి బిజెపి నాయకులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్)** నిర్మల్ జిల్లా బైంసాలో ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,బిజెపి నాయకులు శేఖర్ యాదవ్,బోర్ నరసింహ,సిద్ధి రాములు,సంజయ్ గాంధీనగర్ నరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు..

### -ఎమ్మెల్యే కేపీ.వివేకానందగౌడ్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తన జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానందని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి,ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాక్షేత్రంలో పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆశీర్వదిస్తూ,గుబ్బల లక్ష్మీనారాయణ తో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందకి గుబ్బల లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరీ వెంకట శేషయ్య,బొలిశెట్టి దుర్గారావు,కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్,కాలనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త, నాయకులు సాయిరాం రెడ్డి,అలీ భాయ్, కిషోర్,ఎస్ వి జి నాయుడు,కాకి వెంకట రమణమూర్తి,వల్లూరీ ప్రసాద్,మురళి, వెంకటేష్ కుడిపూడి, శ్రీనివాసులు, నారాయణ,శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

### : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు,కాలనీల సభ్యులు,మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న మంచినీటి,కరెంట్, మంజీర నీటి డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించాలని పలువురు విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## షాద్ నగర్ లో ఘనంగా బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సర్కార్ దావాఖానలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులుబీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహ ఆధ్వర్యంలో స్థానిక సర్కార్ దావాఖానలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ రాజకీయాల్లో అత్యంత ప్రతిభను కనబరుస్తూ సామాన్య ప్రజల మనస్సులు దోచుకున్న నాయకుడు మురళీకృష్ణ యాదవ్ అని ఈ సందర్భంగా కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్లు యుగంధర్, పిల్లి శేఖర్,జూపల్లి శంకర్,చిన్న యాదగిరి,నాయకులు నందిగామ శ్రీనివాస్, కొండ మల్లేష్, సుశాంత్,పిట్టల మల్లేష్,పిల్లి సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియన్,అర్జున్ అవార్డు ,ద్రోణాచర్య అవార్డు గ్రహీత:ఎస్ రమన్..

## హైదరాబాద్ లో స్వాగతించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి(హైదరాబాద్):** ఒలింపియన్,అర్జున అవార్డు%౦%ద్రోణాచార్య అవార్డు గ్రహీత రామన్ ని హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా స్వాగతించి,అనంతరం కేంద్ర ఖనిజ బొగ్గు శాఖ మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,తన రమన్ అకాడమీ ద్వారా అనేక అర్జున అవార్డు గ్రహీతలను, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారులను తయారుచేసి,దేశం తరఫున గౌరవంగా పోటీపడేలా ప్రోత్సహించారని అన్నారు.అదేవిధంగా భారత క్రీడల అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవకు మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తూ,ఇంకెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పిల్లల ఆటవిడుపుకు, పెద్దల మానసిక ప్రశాంతతకు

# పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయి





### : ఎమ్మెల్యే..ఎంపీ..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** 125 - గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహాదేవపురం పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పిల్లల ఆటవిడుపుకు, పెద్దలకు మానసిక ప్రశాంతతకు చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయనిపార్కులను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,నవాబ్ భాయ్,ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి,చెట్ల వెంకటేష్,సుంకరి చందు,చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్,వహీద్, దూలప్ప,బోయిని మహేష్,శివ నాయక్, ప్రసాద్, మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,రంగా రావు,కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి,ప్రవీణ్ కుమార్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రైతులకు రక్షణ కవచం..

### 5వ తేదీ 28 మండలాల్లో భూభారతి..రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు..

### రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్): తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి (రేపటి నుంచి) 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు.
ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు.
తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం,గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒక



కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధరణితో ప్రజల జీవితాలను ఆగమాగం చేసింది. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి.గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారు.ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగింది.రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు కాగా దానిని అమలు చేయడం మరో ఎత్తు.ప్రజలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

**భూ భారతి అమలవుతున్న 28 మండలాల వివరాలు..**

ఆదిలాబాద్ - భోరజ్
భద్రాద్రి కొత్తగూడెం - సుజాతనగర్
హనుమకొండ - నడికుడ
జగిత్యాల - బుగ్గారం
జనగాం - ఘన్‌పూర్
జయశంకర్ భూపాలపల్లి - రేగొండ
జోగులాంబ గద్వాల్ - ఇటిక్యాల్
కరీంనగర్ - సైదాపూర్
కొమరంభీం ఆసిఫాబాద్ - పెంచికల్‌పేట్
మహబూబాబాద్ - దంతాలపల్లె
మహబూబ్ నగర్ - మూసాపేట్
మంచిర్యాల - భీమారం
మెదక్ - చిల్పిచెడ్
మేడ్చల్ మల్కాజిగిరి - కీసర
నాగర్‌కర్నూల్ - పెంట్లవల్లి
నల్గొండ - నకిరేకల్
నిర్మల్ - కుంతాల
నిజామాబాద్ - మెండోరా
పెద్దపల్లి - ఎలిగేడ్
రాజన్న సిరిసిల్ల - రుద్రంగి
రంగారెడ్డి - కుందుర్గ్
సంగారెడ్డి - కొండాపూర్
సిద్దిపేట - అక్కన్నపేట
సూర్యాపేట - గరిడేపల్లె
వికారాబాద్ - ధరూర్
వనపర్తి - గోపాలపేట
వరంగల్ - వర్ధన్నపేట్
యాదాద్రి భువనగిరి - ఆత్మకూర్.

## నేటి నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, మే 4 ప్రజావినికిడి:** రాష్ట్ర రైతాంగానికి సాగు సంబంధిత అంశాలపై అవగాహన కల్పనకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే నూతన కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 5 నుంచి జూన్ 13 వరకు సుమారు 1200 గ్రామాలలో నిర్వహిస్తామన్నారు. సుమారు 200లకు పైగా శాస్త్రవేత్తలతో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. దక్షిణ తెలంగాణ మండలాల్లో సుమారు 100 బృందాలు, ఉత్తర, మధ్య తెలంగాణ మండలాల్లో సుమారు 50 బృందాలు పాల్గొంటాయన్నారు.ఒక్కో బృందం రోజువారి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంపిక చేసుకున్న గ్రామాల రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. యూరియా వాడకం తగ్గింపు, జాగ్రత్తగా రసాయనాల వాడకం, రశీదులను భద్రపరచడం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంపకంపై అవగాహన కల్పిస్తారన్నారు. వీటితోపాటు రైతాంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు సూచనలు, సలహాలందిస్తారని తెలిపారు. రైతులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, వ్యవసాయ సంబంధిత అంశాలపై అనుమానాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లాలోని ధరూర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

## చర్లపల్లి టర్మినల్ ప్రవేశద్వారానికి మరమ్మతులు



**కుషాయిగూడ, మే 4 ప్రజావినికిడి:** చర్లపల్లి రైల్వే శాటిలైట్ టర్మినల్ ప్రవేశ ద్వారానికి ఇరువైపులా ఊడిపడ్డ పైకప్పునకు ఆదివారం మరమ్మతులు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఈదురు గాలులకు పైకప్పు ఊడిపడ్డ విషయం తెలిసిందే. కాగా, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఉన్నతాధికారులతో కలిసి టర్మినల్‌ను ఆదివారం పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక.. జైన మతాచారం 'సంతార'తో మృతి

**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమయ్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది. కాగా, ఆ కుటుంబం ఆధ్యాత్మిక మార్గం వైపు మొగ్గు చూపింది. మార్చి 21న జైన సన్యాసి రాజేష్ ముని మహారాజ్‌ను వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది. మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా వియానాను 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి. కాగా,



జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది. మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తోకాడిస్తున్న పాకిస్తాన్.. ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం!

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది. దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు. వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డ్రోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది. వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా



ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా. దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్‌కి చెందిన మార్క్-1ని సైన్యం మోహరించనున్నది. ఇది ఎనిమిది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి డ్రోన్స్‌ని అడ్డుకునే సామర్థ్యం ఉంది. ఈ వ్యవస్థలో డ్రోన్‌లను కూల్చే లేజర్ టెక్నాలజీ ఉంది. ఇటీవల జమ్మూలో ఈ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం డ్రోన్‌ను ఆర్మీ వైమానిక రక్షణ విభాగం కూల్చివేసింది.జ

# మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు

**న్యూఢిల్లీ:** యూరోపియన్ దేశాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ధ్వజమెత్తారు జైశంంకర్. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. భారతదేశానికి భాగస్వాములు కావాలని, అంతే కానీ బోధకులు అవసరం లేదని చురకలంటిచారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగిన ఆర్కిటిక్ సర్కిల్ ఇండియా ఫోరం సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన




ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు. గతంలో కూడా యూరప్ దేశాల తీరుపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి సమస్యల్ని ప్రపంచ సమస్యలుగా చూపిస్తారని, ప్రపంచ సమస్యల్ని మాత్రం వారు పట్టించుకోరంటూ వ్యాఖ్యలు చేశారు.

## రోడ్డుపై వెళ్తున్న కారు పేలి.. డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటల్లో కాలి డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై రేపు 'సుప్రీం'లో మళ్లీ విచారణ..!



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపు సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరుపనున్నది. గత విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అన్నిరకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొంది. ప్రభుత్వం పూర్తిస్థాయి వాదనలు వినకపోవడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ చెప్పింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని.. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదించింది. వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖయ్యాయి. ఇప్పటికే పలుసార్లు విచారించిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం విజ్ఞప్తి మేరకు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లప విచారించనున్నది.

## 'అది నా బాధ్యత.. మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..? బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?



**దిల్లీ:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.




# జూలై 4న 'తమ్ముడు' విడుదల

గత కొంతకాలంగా సరైన కమర్షియల్ విజయం కోసం ఎదురుచూస్తున్న హీరో నితిన్ తన ఆశలన్నీ 'తమ్ముడు'పైనే పెట్టుకున్నాడు. ఈ చిత్రం తనకు మళ్లీ సక్సెస్ ట్రాక్‌ను ఎక్కిస్తుందని నమ్మకంతో ఉన్నాడు. అయితే గత రెండేళ్లుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. శ్రీరామ్ వేణు దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం ఆదివారం ఓ వీడియో రూపంలో అధికారికంగా ప్రకటించింది. ఈ మధ్యకాలంలో సినిమా ప్రమోషన్స్‌లో, క్రియేటివ్ వీడియోస్‌లో దర్శకులు ఎంతో ఎనర్జీగా పాల్గొంటున్నారు. ఈ కోవలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీ వీడియోను కూడా క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. ఈ వీడియోలో యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విషెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా...వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు? అని అడుగుతారు.

# అవనిగా

## మెరిసిపోతున్న త్రిష

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ సినిమా విశ్వంభర. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇవాళ త్రిష పుట్టిన రోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఓ సరికొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది. విశ్వంభరలో త్రిష అవని పాత్రలో కనిపించనుంది. మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో త్రిష సంప్రదాయ చీరకట్టులో భలే మెరిసిపోయింది. త్రిష బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ కు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ త్రిష కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ భారీగా ఉండనున్నట్టు చిత్ర యూనిట్ ఇప్పటికీ క్లారిటీ ఇచ్చింది. చిరూ కెరీర్లోనే భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఓ వైపు షూటింగ్ ను నిర్వహిస్తూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేస్తూ మేకర్స్ నిర్మాణాన్ని చాలా వేగవంతం చేశారు. విశ్వంభరకు సంబంధించిన డబ్బింగ్ వర్క్ కూడా మొదలుపెట్టినట్టు చెప్తున్నారు. యువి క్రియేషన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే త్రిష, చిరంజీవి కలిసి గతంలో స్టాలిన్ సినిమాలో నటించారు. అప్పట్నుంచి మళ్లీ ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించింది లేదు. ఇప్పటికే విశ్వంభర పై మంచి అంచనాలు నెలకొన్నాయి. నాలుగు పదుల వయసులో కూడా త్రిష కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాలతో సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసిన త్రిష ఆ తర్వాత పలు స్టార్ హీరోలతో కలిసి నటించింది. ప్రస్తుతం త్రిష విశ్వంభర తో పాటూ థగ్ లైఫ్, సూర్య45, రామ్ సినిమాల్లో నటిస్తోంది.




# దిల్ రాజు 'లార్వెన్ ఏఐ' స్టూడియోను ప్రారంభించిన తెలంగాణ మంత్రి

తెలుగు చిత్ర పరిశ్రమలో సాంకేతిక వినియోగంలో మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన 'లార్వెన్ ఏఐ' స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో లోగోను మరో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు దిగ్గజ దర్శకులు, ప్రముఖులు హాజరై దిల్ రాజుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దిల్ రాజుతో తనకు ఎప్పటినుంచో మంచి పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమా నిర్మాణానికి జోడించాలనే బలమైన సంకల్పంతో దిల్ రాజు ఈ స్టూడియోను నెలకొల్పారని ప్రశంసించారు.

"ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వీడియోలతోనే లార్వెన్ ఏఐ స్టూడియో సామర్థ్యం ఏమిటో అర్థమవుతోంది. టెక్నాలజీ విషయంలో మనం ప్రపంచవ్యాప్తంగా లీడర్స్‌గా నిరూపించుకున్నాం. ఈ లార్వెన్ స్టూడియో మన తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తెస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. కథను చెప్పడం దగ్గర నుంచి సినిమా పంపిణీ వరకు అన్ని దశల్లోనూ 'ఏఐ' సాంకేతికతను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్‌తో పాటు తెలుగులో 'కల్కి' వంటి చిత్రాల బృందాలు ఇప్పటికే ఏఐను ఉపయోగించినట్లు గుర్తు చేశారు. చిత్ర పరిశ్రమలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని, మార్పును స్వాగతించి ముందుకెళ్లేవారే నాయకులు అవుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. దిల్ రాజు, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, సుమారు రెండేళ్ల క్రితమే 'ఏఐ' స్టూడియో ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 'క్వాంటమ్ ఏఐ' సంస్థను సంప్రదించి, సినిమా రంగంలో 'ఏఐ' వినియోగంపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు.




"ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ వంటి సినిమా నిర్మాణంలోని అన్ని విభాగాల్లోనూ ఇకపై 'ఏఐ' భాగం కానుంది. స్క్రిప్ట్ సిద్ధమైన తర్వాత ఏఐ సహాయంతో సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్‌తో పూర్తి సినిమాను ముందుగానే చూసుకునే అవకాశం ఉంటుంది. ఇదే మా ప్రధాన లక్ష్యం" అని దిల్ రాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో 'ఏఐ' మరిన్ని మార్పులు తీసుకువస్తుందని, దీనివల్ల సినిమాల సక్సెస్ రేటు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఏఐ' వాడకం ద్వారా దర్శకులు, రచయితలకు సమయం, నిర్మాతలకు డబ్బు ఆదా అవుతుందని, తద్వారా మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. 'ఏఐ' ఒక 'ఎమోషన్స్ లేని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)' అవుతుందని చమత్కరించారు.



ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకులు కె. రాఘవేంద్రరావు, సుకుమార్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి, బాబీ (కె.ఎస్. రవీంద్ర), మోహనకృష్ణ ఇంద్రగంటి, వి.వి. వినాయక్ తదితరులు పాల్గొని, తెలుగు సినిమాలో వస్తున్న ఈ సాంకేతిక మార్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గోపీచంద్ – విజయ్ కాంబో..



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీ డియోల్ తో మాస్ యాక్షన్ జోనర్ లో ఆయన చేసిన జాట్ మూవీ మంచి విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టి అలరించింది. అదే సమయంలో గోపీచంద్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే జాట్ రిలీజ్ అయ్యాక ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ ఇచ్చారు గోపీచంద్. ఆ సమయంలో తన సినిమాల కోసం మాట్లాడారు. అప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తో మూవీ మిస్ అయిందని చెప్పారు. బాలయ్యతో వీరసింహారెడ్డి మూవీ చేశాక తాను విజయ్ తో సినిమా చేసేందుకు ట్రై చేశానని తెలిపారు గోపీచంద్ మలినేని.

నిజానికి.. తాను మెగాస్టార్ చిరంజీవితో వర్క్ చేస్తానని వార్తలు వచ్చాయని, కానీ విజయ్ కు స్టోరీ చెప్పానని తెలిపారు. దిల్ రాజు సమక్షంలో స్టోరీ చెప్పగా.. సింగిల్ సిట్టింగ్ లో కథ విని స్క్రిప్ట్ ఓకే చేశారని వెల్లడించారు. కానీ అప్పుడే పొలిటికల్ ఎంట్రీకి విజయ్ సిద్ధమవుతున్నారని, తనతో సినిమా వద్దని కొందరు చెప్పినట్లు తెలిసిందని అన్నారు. దీంతో ఆ విషయంపై ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. విజయ్ అనవసరంగా గోపీచంద్ మలినేని మూవీని మిస్ చేసుకున్నారని నెటిజన్లు అంటున్నారు. మంచి ఛాన్స్ వదులుకున్నారని కామెంట్లు పెడుతున్నారు. ది గోట్ వంటి సినిమాల కన్నా బదులు.. గోపీచంద్ తో చేతులు కలిపి ఉంటే బాగుండేదని చెబుతున్నారు.

ఎందుకంటే సరైన మాస్ అవతార్ లో ఆయన చూపించేవారని అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి అది నిజమేనని చెప్పాలి. మాస్ యాక్షన్ సినిమాలకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారు. కనీసం జన నాయగన్‌కు బదులుగా తన చివరి చిత్రానికి గోపీచంద్ ను ఎంచుకుని ఉండాల్సిందని అనేక మంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సన్నీ డియోల్ కే మంచి హిట్ అందించిన గోపీచంద్.. విజయ్ అయ్యి ఉంటే ఇంకా అదరగొట్టి ఉండేవారని చెబుతున్నారు. అదే సమయంలో టాలీవుడ్.. కోలీవుడ్.. అంటూ ప్రాంతీయ అహంకారాలను పక్కన పెట్టాలని, బలమైన కథలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. అది ఎవరైనా.. ఎక్కడైనా అదే ఫార్ములా ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏదేమైనా మలినేనిని అనవసరంగా విజయ్ మిస్ చేసుకున్నారనే చెప్పాలి.

# హుషారుగా 'జన్మ జన్మల బంధం..'



ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలో వస్తున్న తొలి చిత్రం 'శుభం'. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ఆమె నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'శుభం' ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మొదటి సింగిల్ 'జన్మ జన్మల బంధం'ను విడుదల చేశారు. ఇది ప్రమోషనల్ వైబ్ కోసం రూపొందించి ఓ ఎనర్జిటిక్ రీమిక్స్ పాట. నిర్మాతతో పాటు ప్రధాన తారాగణం ఈ ప్రమోషనల్ సాంగ్‌లో కనిపిస్తారు. ఈ సాంగ్‌లో సమంత అందరి దృష్టిని ఆకర్షించేలా ఉన్నారు. టీం అంతా కూడా ఫుల్ వైబ్‌లో ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఈ ప్రమోషనల్ సాంగ్ బీట్ చాలా హుషారుగా ఉంది. నవ్వు, భయం ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను 'శుభం'లో పొందు పర్చారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ వంటి వారు నటించారు. 'శుభం' ఈ వేసవికి ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం కానుంది.

# ఫరియా మ్యాడ్‌నెస్ స్టార్ట్ ?

జాతి రత్నాలు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఫరియా అబ్దుల్లా ఆ సినిమాతో మంచి హిట్ ను అందుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి నటిగా మంచి పేరు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా ఆఖరిగా మత్తు వదలరా2 లో కనిపించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయినప్పటికీ ఆ తర్వాత ఫరియా నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే తాజాగా ఇప్పుడు ఫరియా ఇన్‌స్టాగ్రమ్ లో చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది. ఫరియా ఓ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చిన ఓ టీజర్ ను తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. ది టైటిల్ ఈజ్ హిజ్ నేమ్, అతని ఆటకు రెడీ గా ఉండు. మ్యాడ్‌నెస్ స్టార్ట్ కానుందంటూ ఆ పోస్టర్ కింద రాసి ఉంది. మోషన్ పిక్చర్స్, బురా, సద్ది క్రియేటివ్ ఆర్ట్స్ బ్యానర్లు ఆ సినిమాను సంయుక్తంగా రూపొందిస్తున్నాయి. అమర్ బురా, జయకాంత్, వేణు సిద్ది ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా నటిస్తున్నానని డైరెక్ట్ గా చెప్పకపోయినప్పటికీ ఆ టీజర్ ను ఆమె షేర్ చేయడం వెనుక ఉద్దేశం అదే అని ఆమె ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సంవత్సరం తర్వాత ఫరియా సినిమా ఓకే చేసిందని, ఈ ప్రాజెక్టుతోనే ఫరియా మళ్లీ స్క్రీన్ పైకి రానుందని వారు భావిస్తున్నారు. ఫరియా షేర్ చేసిన ఆ టీజర్ డార్క్ కామెడీ మూవీ అని తెలుస్తోంది. ఫరియా పోస్ట్ ఆమె కంబ్యాక్ ను సూచిస్తే, తెలుగు మూవీ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ టైమ్ లో ఆమె కూడా ఒక అధ్యాయంలోకి అడుగుపెట్టినట్టే అవుతుంది. మరి ఈ సినిమా అయినా ఫరియాకు మంచి హిట్ ను అందించి, తనను బిజీ ఆర్టిస్టుగా మారుస్తుందేమో చూడాలి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613